




GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 140 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 బుధవారం 13 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





## తెలంగాణకు భారీ వర్ష సూచనతో

# అప్రమత్తం



-72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

-కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు

-ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు

-అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష

**హైదరాబాద్,ఆగస్ట్ 12(సమయజ్యోతి):** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధి. కారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచిం చారు. అకస్మిక వరదలు సంభవిం చినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

02

### బంగారం దిగుమతులపై

## సుంకాలు ఉండవు..

### ట్రంప్ కీలక ప్రకటన



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణంతో న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'బంగారం' లాంటి వార్త చెప్పారు.

## లోక్‌సభను రద్దుచేసి..

# మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

### తృణమూల్ ఎంపి అభిషేక్ బెనర్జీ డిమాండ్



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(సమయజ్యోతి):** గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు- చేసుకున్నాయని పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తప్పులతో కూడిన ఓటర్ల జాబితాను ఉపయోగించే భాజపా అధికారంలోకి వచ్చింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాలు ఇలాగే ఎన్నికయ్యారు. లోక్‌సభను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలి. అవసరమైతే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా, తృణమూల్‌తో పాటు- ప్రతిపక్ష ఎంపీలందరూ అందుకు సిద్ధమే' అని బెనర్జీ పేర్కొన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఓటర్ జాబితాలు సరిగ్గానే ఉన్నాయని.. బెంగాల్, బిహార్‌లో మాత్రమే తప్పుగా ఉన్నాయని ఈసీ ఎలా చెబుతుందని ప్రశ్నించారు. బిహార్‌లో న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగితే భాజపా ఓడిపోతుందని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌ను నిర్వహించాలనుకుంటే ముందుగా లోక్‌సభను రద్దు చేయాలన్నారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయనేందుకు విపక్షాలు ఆధారాలు కూడా చూపించాయన్నారు. ఎన్నికల సంఘాన్ని భాజపా ఎందుకు వెనకేసుకొస్తోందని ప్రశ్నించారు. భాజపా, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కయి ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్నారు. 'ప్రజాస్వామ్యం వినాశనమైంది' పేరుతో ఇండియా కూటమి నేతలకు ఆయన ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఓటు- చోరీకి వ్యతిరేకంగా ఒక వెబ్‌పేజీని ప్రారంభించి, అవకతవకలు గుర్తిస్తే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా సోమవారం విపక్షం నిరసన ర్యాలీ నిర్వహించింది. దీన్ని అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిని విడుదల చేశారు.

## తెలంగాణ జిల్లాల్లో

# భారీ వర్షాలు



02

-ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్

-ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు

-ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ

-భారీగా నీటి చేరికతో సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల

-నీట మునిగిన వరంగల్ జంటనగరాలు

-మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు

**హైదరాబాద్,ఆగస్ట్ 12(సమయజ్యోతి):** తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరి స్తుంది. ప్రయాణాలు మాను కోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది.

### గాజాలో మారణహోమం అంటూ పోస్ట్

## కాంగ్రెస్ ఎంపి ప్రియాంక వాద్రాపై ఇజ్రాయిల్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(సమయజ్యోతి):** వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ వర్సెస్ ఇజ్రాయెల్‌గా మారింది. ఇజ్రాయెల్‌పై ప్రియాంకాగాంధీ పెట్టిన పోస్ట్ దుమారం

మిగతా 2లో...

## నిరాధార ఆరోపణలతో

# ప్రతిష్టకు భంగం



### బండి సంజయ్‌కు కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ

**హైదరాబాద్,ఆగస్ట్12(సమయజ్యోతి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధార మైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు.

మొదటిపేజీ తరువాయి

## గాజాలో మారణహోమం అంటూ పోస్ట్
# కాంగ్రెస్ ఎంపి ప్రియాంక వాద్రాపై ఇజ్రాయిల్ విమర్శలు

రేపుతోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోందని.. ఇప్పటికే 60,000 మందికి పైగా చంపారని.. అందులో 18,430 చిన్న పిల్లలు చనిపోవడం దారుణం అన్నారు. ఇప్పుడు వందలాది మంది పిల్లలు సహా లక్షలాది ప్రజలు ఆకలితో మరణించేలా చేయడం ఘోరం అని వ్యాఖ్యానించారు. మౌనం, నిస్సాహయత కారణంగా ఈ నేరాలకు వీలు కల్పించడం కూడా నేరమే అని అన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ ఇంత విధ్వంసం సృష్టిస్తుంటే.. భారత ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటు- అని ప్రియాంకాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రియాంక ఆరోపణలను భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. మీ మోసం సిగ్గుచేటు-అని వ్యాఖ్యానించారు. జాతి నిర్మూలన వాదనను ఖండించారు. ఇజ్రాయెల్.. హమాస్ ఉగ్రవాదులను మాత్రమే చంపిందన్నారు. పౌరులను హమాస్ మానవ కవచాలుగా ఉపయోగించుకుని దారుణలకు పాల్పడిందని గుర్తుచేశారు. గాజాలోకి ఇజ్రాయెల్ 2 మిలియన్ టన్నుల ఆహారాన్ని అందించిందని చెప్పారు. కావాలనే హమాస్.. పౌరులను నిర్బంధించి.. ఆకలిని సృష్టిస్తోందని తిప్పికొట్టారు. గత 50 సంవత్సరాల్లో గాజా జనాభా 450 శాతం పెరిగిందని పేర్కొన్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబం ధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయం లో బయటకు రాకుండా ఉండేం దుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,ఆగస్ట్ 12(సమయజ్యోతి):**

తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మాను కోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జల మయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటి కప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లు తున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. గోల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గోల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరం గల్, హనుమకొండ, మహబూబ్ నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువన గిరి, మహబూబ్ నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం
## ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు
## ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(సమయజ్యోతి):**

నెలాఖరులోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్య్ర సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్య్ర సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు

## మంత్రి పదవిపై మరోమారు
# రాజగోపాల్ కస్సుబుస్సు

-ఇద్దరం అన్నదమ్ములం సమర్ధులమే అని వ్యాఖ్య
-ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో

**నల్గొండ,ఆగస్ట్12(సమయజ్యోతి):**



మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా

మొదటిపేజీ తరువాయి

# బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు..

బంగారం దిగుమతులపై అదనపు సుంకాలు ఉండవని స్పష్టం చేశారు.ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని అమెరికా కస్టమ్స్ అధికార వర్గాలు ఇటీవలే పేర్కొన్న విషయం తెలిసిందే. ఈమేరకు జులై 31న ఓ ప్రకటన విడుదల చేశారు. అదే సమయంలో గోల్డ్ బార్‌లపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇస్తూ త్వరలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తారని వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ విషయంలో గందరగోళం నెలకొంది. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీంతో ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు బంగారంపై సుంకాలు విధించబోమంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. 'బంగారంపై సుంకాలు ఉండవు' అని రాసుకొచ్చారు.

# 150 ఏళ్ల మర్రిచెట్టు నేలమట్టం

**వికారాబాద్,ఆగస్ట్ 12(సమయజ్యోతి):**

సుమారు నూట యాభై ఏళ్ల నాటి పురాతన భారీ మర్రిచెట్టు- నేలమట్టమైంది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కోడంగల్ చౌరస్తా సమీపంలో బాలు టిఫీన్ సెంటర్ వద్ద ఈ వృక్షం నెలకు కూకటీ- వేళ్లతో పెకులించి కింద పడింది. గత రెండు రోజులుగా కురుసిన భారీ వర్షాలకు ఈ మర్రి చెట్టు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వేర్లతో పూర్తిగా పడిపోయిన మర్రి వృక్షాని పరిశీలించారు. ప్రతి రోజు ఈ చెట్టు- కింద బాలు అనే వ్యక్తి టిఫీన్ సెంటర్ నడిపేవాడు. అయితే ఈ రోజు ఉదయం భారీగా వర్షం పడటంతో టిఫీన్ సెంటర్ బంద్ చేశాడు. దీంతో ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు. షాద్‌నగర్ నుంచి పరిగికి వచ్చే రహాదారిలో ఈ చెట్టు- పడిపోవడంతో ప్రయాణికులకు ఏలాంటి ప్రమాదాలు జరగలేవు. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అటు- ఆటూ రెండు స్థంబాలు విరిగి నెలకు వంగిపోయాయి. వెంటనే మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో చెట్టు-ను కొంత సమయం తీసుకుని రంపలతో కట్ చేసి చెట్టు-ను రోడ్డుపై నుంచి తొలగించారు. విద్యుత్ శాఖ అధికారులు దగ్గరుండి వెంటనే స్థంబాలను వైర్లను సరి చేశారు. కొంత రాకపోకలకు అంతరాయం ఎర్పడ్డ తర్వాత ప్రయాణికులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# యాపాలగూడ హై స్కూల్ లో వైద్యశిబిరం, డా, సర్ఫారాజ్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఆదిలాబాద్ రూరల్మండలములోని యాపాలగూడ హై స్కూల్ యందు పిల్లలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించినట్టు డా సర్ఫరాజ్ తెలియజేసినారు,బడి పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతగూర్చి తెలిపి, తినేముందు తిన్న తరువాత చేతులు శుభ్రంగా కడుగుకోవాలి వారానికి, ఒక్కసారి గొర్లు కాతిరించు కోవాలని ఎం ఎల్ హెచ్ పి కృష్ణవేణి పిల్లలకు సూచనలు ఇచ్చారు, స్కూల్ యందు వంటగది స్టోరు చుసి పిల్లలకు మధ్యన భోజనం సమయంలో శుభ్రంగా ఉండాలన్నారు, నిన్న జాతీయ నట్టల నివారణ ప్రోగ్రాం లో అందరు ఆల్బండజోలు వేసుకున్నారా అని స్కూల్ ప్రధానోపాధ్యాయులు గారిని ఆదిగినారు వేసుకొనిపిల్లలకు మాప్ అప్ డే రోజు వెయ్యాలని డాక్టర్ చెప్పడమైనది కార్యక్రమం లో యపాలగూడ ఆరోగ్య కార్యకర్త గుండం శ్రీదేవి, ఆశాకర్య కర్తలు సి హెచ్ గంగమ్మ, ఏం, గంగమ్మ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

## సీ.పీతో కలిసి బ్లాక్ స్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 12 :

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి జిల్లా పరిధిలోని 63వ నెంబర్ జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి జాతీయ రహదారుల సంస్థ, పోలీస్, రోడ్లు– భవనాలు, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు చర్చించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు



చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో జాతీయ రహదారుల సంస్థ ఈ.ఈ ఎ.మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, హర్ష, 108 ఈఎంఆర్ఐ సంస్థ ప్రతినిధి రామలింగేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

# చేనేత అవార్డు గ్రహీత కు సన్మానం.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రానికి చెందిన సినియర్ చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్న కు 85 ఏళ్ళు ఆయనను చేనేత కార్మిక రాష్ట్ర అవార్డు కు ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వం తరపున హైదరాబాద్ లో రాష్ట్ర చేనేత జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా ఈ నెల 7 న అవార్డును అందజేశారు. దేవరకొండ లచ్చన్న దాదాపు 60 ఏళుల్లగా చేనేత మగ్గం పని చేయడమంటే ఆశమాసి కాదని అన్నారు. అమరచింత చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్న ను మాజీ జడ్పీటీసీ రాజేందర్ సింగ్, బి. ఆర్. ఎస్. పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సిములు గౌడ్ అభినందించి ఆయనను శాలవతో సన్మానించారు.అమరచింత కు రాష్ట్ర చేనేత అవార్డులు రావడం అభినందనీయమని అన్నారు.



# నందిపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 12 :

నందిపేట మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, పశు వైద్యశాల, నర్సరీ, ఫైర్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, వెంట వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం అయిన పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

అంతకుముందు కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కు సూచించారు. హై రిస్క్ కేసులను సీ.హెచ్.సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయాలని అన్నారు. డెలివరీల సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కడ కూడా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని



హితవు పలికారు. అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరుపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, అలాంటి సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంబాబును, ఎరువుల గోడౌన్ నిర్వాహకుడు ఎం.కార్తిక్ ను ఆదేశించారు. పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. వెటర్నరీ హాస్పిటల్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి పశు వైద్యాధికారి డాక్టర్ నితీశ్ వర్మ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనతరం కలెక్టర్ ఫైర్ స్టేషన్ ను సందర్శించి, విపత్తులు, అతివృష్టి సంభవించిన సమయాలలో సత్వరమే స్పందించి సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నర్సింగ్ రావును ఆదేశించారు. నూతనంగా నిర్మాణం అవుతున్న ఫైర్ స్టేషన్ భవనం తుది దశ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. అక్కడి నుండి నర్సరీని సందర్శించిన కలెక్టర్, మొక్కలు ఆరోగ్యంగా ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీలో మిగిలి ఉన్న వివిధ రకాల మొక్కలను వేగంగా పంపిణీ చేస్తూ, వాటిని నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రావును ఆదేశించారు. తహసిల్దార్ కార్యాల యాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ సంతోష్ ను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ శ్రీనివాస్ రావు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీశారు. ఈ నెల 13న చేపట్టనున్న మార్కింగ్ మహా మేళాలో లబ్దిదారులు అందరూ మార్కింగ్ పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. గ్రౌండింగ్ అయిన అనంతరం ఇళ్ళ నిర్మాణ పనులు చేపట్టి వేగంగా పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# సమాచార హక్కు చట్టం దరఖాస్తుల్ని పరిష్కరించాలి: కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 12.

సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రేపు(బుధవారం) జిల్లాలో రాష్ట్ర సమాచార కమిషన్ బృందం పర్యటన నేపథ్యంలో శాఖల వారీగా ఇప్పటివరకు నమోదైన దరఖాస్తులు, వాటి పరిష్కారం, పెండింగ్ కేసులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలన్నారు. అన్ని శాఖల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ తప్పనిసరిగా ఉండాలని, 4(1) బి రిజిస్టర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రేపు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై కమిషన్ బృందం విచారణ చేపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ యువజనోత్సవ సందర్భంగా బైక్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఇందిర ప్రియదర్శిని మైదానంలో మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్సాహంగా బైక్ నడుపుతూ ర్యాలీని ప్రారంభించారు.యువతకు హెచ్ఐవి,ఎయిడ్స్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో అక్టోబర్ 31 వరకు వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారనీ జిల్లా కలెక్టర్ చెప్పారు.అవగాహన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకుని పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నివారణ చర్యల పట్ల విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.మెడికల్ సిబ్బంది సైతం పూర్తి అవగాహన కలిగి ఉండాలని,హాట్ స్పాట్స్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని,లో లెవెల్ వంతెనల వద్ద నీటి ప్రవాహం ఉన్న సమయంలో అటుగా వెళ్లవద్దని సూచించారు.అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 0.3 శాతం ఎయిడ్స్ పాజిటివ్ కేసులు ఉన్నాయని,గతంతో పోలిస్తే కేసుల సంఖ్య తగ్గిందన్నారు.వ్యాధి నివారణ చర్యలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.వ్యాధి సంక్రమించినవారు ఆత్మ స్థైర్యం కోల్పోకుండా క్రమం తప్పకుండా మాత్రలు తీసుకుంటూ వ్యాయామం చేయాలని సూచించారు.అనైతిక లైంగిక చర్యల వల్ల వ్యాధి సోకుతుందని,రక్తం ట్రాన్స్ఫర్ చేసే సమయంలోనూ పూర్తి పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఎయిడ్స్ పరిక్షలతో పాటు ఉచితంగా వైద్య చికిత్సలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంబధిత అధికారులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించు కోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్తాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గగరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమన కాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణ కాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయం కరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మత తత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరు వలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కుల మతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్ధ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు.

# సమయ జ్యోతి న్యూస్ కథనానికి స్పందన

## స్పందించిన మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

సమయ జ్యోతి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్తకు స్పందించన మండల విద్యాధికారి నిజముద్దీన్ కాంప్లెక్స్,అధికారి కిషోర్ కుమార్ మంగళవారం పాఠశాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో మొత్తం మూడు గదులను రెండు గదులు వినియోగానికి అనుకూలంగా లేవనీ ఈ విషయంపై గత జూన్ మాసంలోనే పాఠశాల సందర్శన సమయంలోనే హెచ్‌ఎం, టీచర్లకు సూచనలు ఇవ్వడం జరిగినదని తెలిపారు. కూలిపోయే స్థితిలో ఉన్న గదులలో తరగతులను నిర్వహించడం వద్దని, మధ్యాహ్నం భోజనం నిర్వాహన గాని ఆఫీసు కార్యకలాపాలు గాని



నిర్వహించ రాదని సూచించడం జరిగిందన్నారు. సూచనలు కచ్చితంగా పాటించవలసిందిగా తెలియజేయడమైనది భద్రత కారణాల దృశ్య మంచిగా ఉన్న ఒక్క బ్లాక్లోను తరగతి గదిని మాత్రమే బోధనకు, ఇతర పాఠశాల కార్యక్రమంలో నిర్వహించాలనీ హెడ్మాస్టర్, టీచర్ల స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం అయినది జరిగిందని తెలిపారు. ఈ రోజు సందర్శన సందర్భంగా వారు మాట్లాడుతు కూలిపోయే స్థితిలో ఉన్న తరగతి గదులను ఎట్టి పరిస్థితులలో ఉపయోగించరాదని ఇన్చార్జి హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. త్వరలో జిల్లా అధికారుల కు కూలిపోయే స్థితిలో ఉన్న రెండు తరగతి గదులను కూల్చివేసి విద్యార్థుల భద్రత కోరకు నూతన గదుల నిర్మా ణానికి ప్రతిపాదనాలు పంపుతున్నట్లూ తెలిపారు.

# క్యూబాలో సామ్యవాద స్థాపకుడు, అలీనోద్యమనేత ఫిడెల్ కాస్ట్రో జయంతి (ఆగష్టు 13)



ఫిడెల్ కాస్ట్రో పూర్తి పేరు ఫిడెల్ అలెహంద్రో కాస్ట్రో రుజ్, క్యూబా రాజకీయ నాయకుడు, విప్లవకారుడు. కాస్ట్రో క్యూబాను 1959 జనవరి నుండి 2008 ఫిబ్రవరి వరకు పరిపాలించాడు. ఇతను క్యూబా నియంత బాటిస్టాను సాయుధ పోరాటం ద్వారా తొలగించి అధికారం చేపట్టాడు. క్యూబాను పశ్చిమార్థ భూగోళంలో మొట్ట మొదటి సామ్యవాద దేశంగా మార్చాడు. ఇతడు అమెరికాకు బద్ధ వ్యతిరేకి. అమెరికా గూఢాచార సంస్థ సి.ఐ.ఏ (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ) కాస్ట్రోను హత్య చేయటానికి మొత్తం 638 సార్లు విఫలయత్నం చేసింది. ఇతడు కాల్చే చుట్టలో బాంబు పెట్టి, అతని స్కూబా-డైవింగ్ సూట్‌లో ప్రాణాంతకమైన ఫంగస్‌ను ఉంచటం వంటి పలు విన్నూత విధానాలతో హత్యాప్రయత్నం చేసింది. మాఫియా తరహాలో కాస్ట్రోను కాల్చివేయటానికి కూడా ప్రయత్నించింది. ఆఖరికి అతని మాజీ ప్రియురాలు మారిటా లోరెంజ్ ద్వారా కూడా ఇతనిని హత్యచేయుటకు సి.ఐ.ఏ ప్రయత్నించింది. కానీ ప్రతీ సారీ కాస్ట్రో మృత్యుంజయుడై బయటపడి అమెరికాకు పక్కలో బల్లెమై ఎదురు నిలిచాడు. కాస్ట్రో క్యూబాలోని మయారి పట్టణానికి సమీపంలో ఉన్న బిరాన్ అనే గ్రామంలో ఆగస్టు 13, 1926 న జన్మించాడు. ఇతని తండ్రి స్పెయిన్ దేశం నుండి వలస వచ్చిన చెరకు తోటల పెంపకందారుడు. కాస్ట్రో తల్లి లీనా రుజ్ గొంజాలెజ్ ఇంటి పనిమనిషి, కాస్ట్రోకు 15 ఏళ్ల వయసు వచ్చేదాకా తండ్రి ఏంజెల్ కాస్ట్రో, మరియా లూయిసా అర్గోటా అనే మరో మహిళతో వివాహమైనది. బాల్యంలో కాస్ట్రో అనేక పరాయి ఇళ్లలో పెరగటమే కాకుండా, వివాహేతర సంతానంగా ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. కాస్ట్రో 1947లో క్యూబన్ పీపుల్స్ పార్టీలో చేరాడు. 1950లో హవానా విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. తరువాత కాస్ట్రో హవానాలోనే న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించాడు. 1952లో క్యూబా ప్రతినిధుల సభ కొరకు జరగబోయే ఎన్నికలలో పోటీచేశాడు. కానీ అదే సమయంలో బాటిస్టా మిలిటరీ కుట్ర ద్వారా అధికారాన్ని చేజిక్కించుకుని రాజ్యాంగాన్ని బహిష్కరించి క్యూబాలో నియంతృత్వాన్ని నెలకొల్పాడు. కాస్ట్రో బాటిస్టా నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక రహస్య విప్లవ వర్గానికి నాయకత్వం వహించాడు. జూలై 26, 1953 న కాస్ట్రో దళాలు శాంటియాగో దె క్యూబా నగరం లోని మోన్‌కాడా సైనిక స్థావరాన్ని ముట్టడించాయి. ఈ ముట్టడిలో పట్టుబడటంతో కాస్ట్రోకు 15 సం.లు కారాగార శిక్ష విధించబడింది. కానీ 1955లో బాటిస్టా ఇతనిని విడుదల చేశాడు. విడుదలైన వెంటనే కాస్ట్రో తన మొదటి తిరుగుబాటు జరిగిన రోజు స్మారకంగా జూలై 26 ఉద్యమం అనే పేరుతో ఒక విప్లవ దళాన్ని నిర్మించాడు. ఈ విప్లవ దళంతో కాస్ట్రో మెక్సికో ప్రవాసం వెళ్లాడు. అక్కడే ప్రఖ్యాత విప్లవ కారుడు చే గెవారా వీరితో కలిసాడు. మొత్తం 82 మందితో కూడిన ఈ విప్లవ దళం మరలా తిరిగి డిసెంబరు, 1956లో క్యూబాలో కాలు మోపింది. ఈ దళంలోని 70 మంది వెంటనే చంపివేయబడ్డారు. కాస్ట్రో, అతని సోదరుడు రౌల్ కాస్ట్రో, చే గెవారాలతో కూడిన మిగిలిన 12 మంది క్యూబా ఆగ్నేయ ప్రాంతంలోని సియెర్రా మేస్త్రా పర్వత శ్రేణిలోకి పారిపోయారు. ఆ పర్వత ప్రాంతంలోని చుట్టుపక్కల ప్రజలు కాస్ట్రో విప్లవదళంలో చేరారు. కాస్ట్రో 1958 డిసెంబరు నెలలో తన విప్లవదళంతో హవానాకు బయలుదేరాడు. మార్గ మధ్యంలో అతనికి లభించిన ప్రజాదరణను చూచిన బాటిస్టా జనవరి 1, 1959 న దేశం విడిచి పారిపోవటంతో క్యూబా నాయకుడిగా కాస్ట్రో అధికారాన్ని చేపట్టాడు. అధికారాన్ని చేపట్టిన వెంటనే కాస్ట్రో అమెరికాతో సహా విదేశీయులందరి, స్వదేశీయుల ఆస్థులన్నింటినీ స్వాధీనం చేసుకున్నాడు. ఈ చర్యల మూలంగా అమెరికాతో దౌత్య, వ్యాపార సంబంధాలు దెబ్బతినటంతో కాస్ట్రో అప్పు, ఆయుధాలు, ఆహార సరఫరా ఇత్యాది వాటి కొరకు సోవియట్ యూనియన్ కు దగ్గరయ్యాడు. కాస్ట్రో క్యూబా సహజ వనరులన్నింటినీ జాతీయం చేశాడు. వ్యవసాయాన్ని సమష్టిగా నిర్వహించాడు. క్యూబాలో ఏక పార్టీ పాలనతో సోషలిష్టు రాజ్యాన్ని నెలకొల్పాడు. దీనితో అనేకమంది ధనవంతులైన క్యూబన్లు దేశం విడిచి వెళ్ళిపోయారు. కాస్ట్రో క్యూబాలోని అమెరికా కంపెనీలన్నింటినీ స్వాధీనం చేసుకోవటంతో ఆగ్రహించిన అమెరికా 1960లో క్యూబాతో అన్ని రకాల వ్యాపార ఒప్పందాలను రద్దుచేసుకున్నది. 1961లో అమెరికా క్యూబా నుండి ప్రవాసం వచ్చిన వారి ద్వారా కాస్ట్రో ప్రభుత్వాన్ని కూల్చివేయుటకు విఫల యత్నం చేశారు. ఈ ఘటన తరువాత కాస్ట్రో మరింతగా సామ్యవాదం వైపు మరలాడు. సోవియట్ యూనియన్ తో మరింత బలమైన బంధాలను ఏర్పరచుకుని దానినుండి ఆర్థిక, సైనిక పరమైన సహాయాలను పొందనారంభించాడు. 1962లో సోవియట్ యూనియన్ క్యూబాలో మధ్య తరహా అణు క్షిపణులను మోహరించడంతో అమెరికా అభ్యంతరం తెలిపినది. ఈ సంక్షోభ సమయంలో ప్రపంచమంతటా అణు యుద్ధ భయం ఆవరించింది. కానీ సోవియట్ నేత నికితా కృశ్చేవ్, అమెరికా నేత జాన్ ఎఫ్. కెన్నడీల మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ సంక్షోభం శాంతియుతంగా పరిష్కారమైనది. తరువాతి కాలంలో కాస్ట్రో వర్ధమాన దేశాలలో అలీనోద్యమ నేతగా సమున్నత స్థానాన్ని పొందాడు. కాస్ట్రో దక్షిణ అమెరికా, మధ్య అమెరికా, ఆఫ్రికా లలోని అనేక దేశాలలోని విప్లవోద్యమాలకు సహాయం చేశాడు. కాస్ట్రో ప్రభుత్వం క్యూబన్లకు మెరుగైన విద్యను, ఆరోగ్య సౌకర్యాలను కల్పించింది. 1991లో సోవియట్ యూనియన్ పతనమవటంతో ఆ దేశం నుండి నిరవధికంగా అందుతున్న సహాయం ఆగిపోయింది. అయినా కూడా కాస్ట్రో సామ్యవాద పంథాకే బలంగా కట్టుబడ్డాడు. తన వారసుడుగా ఏనాడో ప్రకటించిన తమ్ముడు రౌల్ కాస్ట్రోకు బాధ్యతలను అప్పగించి ఫిబ్రవరి, 2008లో పరిపాలనా బాధ్యతలనుండి ఫిడెల్ కాస్ట్రో తప్పుకున్నాడు. ఈయన నవంబర్ 26, 2016 న మరణించారు.

డా. జె వి ప్రమోద్ కుమార్,
పైడిమెట్ట. 9490833108

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ గర్ల్స్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ స్టోర్ రూమ్ లలో తిరిగి, స్వయంగా గరిటతో వంటకాలను కలిపి వాటి నాణ్యతను, ల్యాబ్, లైబ్రరీ, ఆట స్థలమును పరిశీలించారు. విద్యార్థులతో హాస్టల్ వసతులు నాణ్యమైన భోజనం పెడుతున్నారా? అని విద్యార్థులను సౌకర్యాల గురించి ఆరా తీశారు. 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిజిక్స్, మ్యాథ్స్ ఎకనామిక్స్, ఇంగ్లీష్ పాఠాలను బోధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కొందరు టీచర్లు విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించలేకపోవడం గమనించి, వారికి సూచనలు చేసి, మాట్లాడారు. క్లాస్ రూమ్ కి వెళ్లే ఉపాధ్యాయులు ముందుగా సంబంధిత సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించాలని ఆదేశించారు. దీంతో విద్యార్థులకు సబ్జెక్ట్ పై పూర్తి స్థాయిలో పట్టు వస్తుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన 30 బెంచీలను ఇతర విద్యాలయాల నుండి తెప్పించవలసిందిగా, ప్రతి నిత్యం జిల్లా విద్యాధికారి తనిఖీలు జరపాలని డి.ఈ.ఓ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామల, ఉపాధ్యాయులు ఉన్నారు.



## సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు

### : జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిపేటలో, ముస్తాబాద్ లో కొంతమంది రాజకీయాల కోసం రైతులని రెచ్చగొడుతూ ధర్నాలు చేపిస్తున్నారని, జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందిస్తామని అన్నారు.

ఈ సీజన్ మొత్తానికి 22వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం మేరకు జిల్లాకు ఈ రోజు వరకు 12 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, ఇంకా జిల్లా రైతులకు కావాల్సిన 11 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా విడతల వారీగా అందుబాటు లోకి తీసుకువస్తామని, రైతులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు.రైతులు కూడా అవసరానికి మించి, యూరియా వాడవద్దని, మోతాదుకు మించి యూరియా వాడటం వల్ల, పంటకు, చీడ పీడకు అధికంగా అశిస్తాయని, నేల ఆరోగ్యం క్షీణిస్తుందని అన్నారు కావున రైతన్నలందరు, యూరియా వాడకాన్ని తగ్గించాలని, యూరియా గ్రాన్యూల్స్ కి బదులుగా, నానో యూరియా వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.



## బాధితురాలికి 3లక్షల ఎల్ఓసి అందజేసిన: మొహమ్మద్ షబ్బీర్ అలీ

సమయజ్యోతి న్యూస్ కామారెడ్డి బ్యూరో

ఆర్థిక లేమితో శస్త్ర చికిత్స చేయించుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్న కామారెడ్డి మండలం గార్గుల్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి భార్య స్వరూపకు, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ, సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయం నిధి నుండి 3లక్షల ఎల్ఓసి అందజేసి, పేద కుటుంబానికి అండగా నిలిచారు. నిమ్స్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి స్వరూపకు నాణ్యమైన శస్త్ర చికిత్స అందించాలన్నారు. విట్టల్ రెడ్డి కుటుంబీకులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులతో మాక్ పోలింగ్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించడానికైబాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి హై స్కూల్ లో మంగళవారం చైర్మన్ మధుసూదన్ రాజు బొట్ల, ప్రిన్సిపల్ ఇంద్రాణి ఆధ్వర్యంలో విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. నలుగురు బాలురు ప్రెసిడెంటు పోస్ట్ కు, నలుగురు బాలికలు ట్రెజరీ పోస్టుకు పోటీ చేయాగా, పోలింగ్ అధికారులుగా 10వ తరగతి విద్యార్థినిలు అక్షర, సాహితి, శ్రీలేఖ, శ్రీవిద్య పోలింగ్ నిర్వహించగా, 6-10 వ తరగతి విద్యార్థులు ఓటింగ్ లో పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపులో ప్రెసిడెంట్ గా కృష్ణసాయి కి 39 ఓట్లు, వైస్ ప్రెసిడెంట్ గా మాజీద్ కి 37 ఓట్లు, ట్రేసరరీ గా రూపిత కి 51 ఓట్లు త్రినయన కి 37 ఓట్లు, 7 చెల్లని ఓట్లు రావడం జరిగింది. కార్యక్రమంలో కరెస్పాండంట్ రవీన్ ప్రసాద్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రశాంత్, రాంకిషన్, గోపి, మురళి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పరిశీలన

### జిల్లా హౌసింగ్ పీడీ

### శంకర్, ఏఈ ఆంజనేయులు

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవల్ ను జిల్లా హౌసింగ్ ఆఫీసర్ పిడి.శంకర్ మరియు ఏఈ ఆంజనేయులు గురువారం మండలంలోని కున్సీ గ్రామంలో పర్యటించి లబ్ధిదారు తప్పటి జ్యోతి భర్త అంజప్పమరియు తంగిడి జ్యోతి భర్త సైబన్న ఇల్లు నిర్మాణాన్ని పనులను పరిశీలించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూగ్రామంలో 35మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 22మంది లబ్ధిదారులు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేస్తున్నారని వారంలోపు పూర్తి చేస్తే లబ్ధిదారుల అకౌంట్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబెర్ పల్లె సురేష్, ఆంజనేయులు గౌడ్, శ్రీను, వేంకటయ్య, పల్లె బుడప్ప, పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్ పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి.. సీఎంను కలిసిన వినయ్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు, ఆర్ అండ్ బి రోడ్లకు, పంచాయతీ రాజ్ రోడ్లకు, ఆర్మూర్ పట్టణ అభివృద్ధి కి నిధులు కేటాయించాలని, ప్రభుత్వ దవాఖానా వైద్యుల నియామకానికి, ఆసుపత్రికి వైద్య పరికరాలను కేటాయించాలని, ప్రత్యేక అభివృద్ధి నిధులు 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు.



## డ్రైవర్లను రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన పోలీస్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవం లో సందర్భంగా పట్టణంలోని కేకే2 టోల్‌గేట్ గెస్ట్‌హౌస్‌లో మందమర్రి ఆటో స్కూల్ బస్, ట్రాలీ, ట్రాక్టర్, వ్యాన్ డ్రైవర్ లకు రోడ్డు భద్రత, నియమ నిబంధన ల పై అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవీందర్, సీఐ శశిధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ రోడ్డు నియమా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సరైన లైసెన్సులు ఉంచుకోవాలని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడడం గానీ, సిగరెట్ తాగుతూ, అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా ప్రాణాలను బలితీసుకోవడమే కాకుండా, కుటుంబాలను రోడ్డున పడేస్తుందని అన్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణం ఇటీవల బైక్‌లపై అధిక వేగంతో డ్రైవింగ్ చేస్తూ అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ కుటుంబాల కోసం ఆలోచిస్తూ డ్రైవింగ్ సమయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్, రామక్రిష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్, సోమగూడెం ఎస్ఐ ఆంజనేయులు, రెండవ ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐలు మిలన్, మజిత్ ఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

### : జిల్లా ఎస్పీ సాయి చైతన్య,

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని నిజమబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణ రెడ్డి, సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆయన జిల్లా ఎస్పీ సాయి చైతన్య, ఆర్ అండ్ బి పంచాయతి రాజ్, మోటార్ వెహికల్, 108 విభాగాల అధికారులతో కలిసి, జాతీయ రహదారి 63 కమర్ పల్లి నుండి బోధన్ వరకు 77 కిలోమీటర్లు పరిధి లోగల రోడ్డును, క్షేత్రస్థాయి పర్యటన జరిపి, రోడ్డు ప్రమాదాలకుడ తావిస్తున్న బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం ట్రాఫిక్ నియంత్రణ చర్యల బలోపేతం చేయాలని, వర్షానికి దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, ఫుట్ పాత్ దుకాణాలు, అడ్వటైజ్మెంట్లు బోర్డ్స్, విగ్రహాలు సెట్ బ్యాక్ చేయాలని, గ్రామాల్లో పాదాచారులు దాటడానికి జీబ్రా క్రాసింగ్ లైన్లు ఏర్పాటు, కొన్ని జంక్షన్లు మూసి వేతకు బారికేడ్ల ఏర్పాటు, మూల మలుపు రోడ్డుల్లో విశాలంగా కనిపించే ఏర్పాట్లు, అవసరమైన చోట్ల రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్ల ఏర్పాటు, అప్రోచింగ్ రోడ్ల వద్ద సూచికలు, జాతీయ రహదారిని కలిపే రోడ్లకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, వేగ నియంత్రణ పరికరాల ఏర్పాటు, బ్లెంకర్లు ఏర్పాటు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పెర్కిట్ ఈఈ ఎ.మల్లారెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ మంచిర్యాల అజయ్, ఆర్టిఏ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ఏఈ సతీష్, డిపిఓ రామకృష్ణ, ట్రాఫిక్ ఎసిపి మస్తాన్ అలీ, ఎసిపీ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ఐఆర్ ఏడి మేనేజర్ వర్ష, 108 రామలింగేశ్వర రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజు, సిఐలు, ఎస్ఐలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల కమిటీ ఏర్పాటు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ అయ్యప్ప స్వామి ఆలయంలో రాజు గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల కమిటీ ఏర్పాటు జరిగింది. గౌరవ సలహాదారుగా గందె రమేష్, అధ్యక్షులుగా మేరుగు అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆరుట్ల మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాకూరి నాగరాజు, సడిమెల ఎల్లం, కోశాధికారిగా కాల్వ బాలాజీ, కార్యదర్శిగా ఆనందరావు, సంయుక్త కార్యదర్శులుగా బాలసాని శ్రీనివాస్, గోపిశెట్టి సంతోష్ ఎంపికయ్యారు.

# జడ్పీ గ్రౌండ్ లో ఇండోర్ స్టేడియం,మినీ స్టేడియంల నిర్మాణానికి 2 కోట్లు రూపాయల నిధులు కేటాయిస్తా

## రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడాల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.



అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పీ గ్రౌండ్ లో ఇండోర్ స్టేడియం, మినీ స్టేడియంల నిర్మాణానికి 2 కోట్ల నిధులను కేటాయిస్తానని, పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి ప్రత్యేక నిధులను కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖ, క్రీడాలు, యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలదేవి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి పాఠశాల మైదానాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న గదులు కొన్ని స్థితుల వ్యవస్థకు చేరుకున్నావని అన్నారు. వాటిని తొలగించి నూతనంగా అదనపు గదులను నిర్మిస్తామని అన్నారు. గ్రామీణ క్రీడా కారులను ప్రోత్సహిద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్య తో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మినీ ఇండోర్ స్టేడియం నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్టేడియం నిర్మాణానికి కావలసిన నిధులను త్వరలోనే విడుదల చేస్తామని అన్నారు.వీరి వెంట పంచాయతీ రాజ్ డి.ఈ పి.ప్రవీణ్ కుమారు, పంచాయతీ రాజ్ ఎ.ఈ. పి.నరేష్ కుమార్, అమరచింత మండల తహసీల్దార్ రవి కుమార్ , అమరచింత మండల ఎంపీడీఓ శ్రీనివాస్, ఎం. పి. ఓ. నరసింహయ్య, అమరచింత మున్సిపాలిటీ కమిషనర్ సి.హెచ్.నాగరాజ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, అమరచింత మండల అధ్యక్షులు కే.జీ.మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్.ఎం. అరుణ్ కుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు శ్యామ్ కుమార్, విష్ణు యాదవ్, దేవరకొండ మోహన్, మాజీ ఎంపీటిసి మహాకాళి విష్ణు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జయ ప్రకాష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమత్ నాయక్, మక్తల్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోఫీక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పి. తిరుమలేష్ యాదవ్, బీసీ రెడ్డి,కృష్ణా నాయక్, బాలరాజు,వీరేశ్ గౌడ్, నరేష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబోధనలో వినూత్న బోధనా పద్ధతులు పాటిద్దాం

## కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

మండలంలోని ముడుమాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గుడెబల్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్గణేశ్ సింగ్ మంగళవారం ఉదయం 11.30నిమిషాల సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండు శేఖర్ బోధిస్తున్న 5వ తరగతి తెలుగు మన జెండా పాఠ్యాంశాన్ని పరిశీలించారు. తరగతి బోధనలో విద్యార్థులతో పలకరింపు, శీర్షిక ప్రకటన,ధ్వని గుర్తింపు,అక్షర గుర్తింపు,విభిన్న ప్రశ్నలతో పాఠ్యాంశ వివరణను ఆసక్తిగా తిలకించి, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ యందు వివరాలు నమోదు చేశారు. తదనంతరం విద్యార్థులతో మన జెండా పాఠ్యాంశం గురించి వివిధ ప్రశ్నలు అడిగే సమాధానాలు రాబట్టి అభినందించారు. విద్యార్థులచే పఠనం చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలో భాగంగా పరిశీలించిన అంశాలు:తరగతి బోధన

## ఏఐ నిర్వహణ-రికార్డు
## లైబ్రరీ నిర్వహణ-రికార్డు
## భవిత కేంద్రం వివరాలు-రికార్డు
## పిటియం నిర్వహణ-రికార్డు

ఉపాధ్యాయుల సమీక్ష సమావేశాల రికార్డు మధ్యాహ్న భోజన నిర్వహణ రికార్డు: స్టాక్, బిల్, టేస్ట్ రిజిస్టర్స్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ విద్యార్థుల హాజరు రిజిస్టర్స్ ను పరిశీలించారు. అదేవిధంగా వర్క్ బుక్, నోట్ బుక్ కరెక్షన్స్ విధిగా చేయాలి , టి యల్ యం విరివిగా వాడాలి. పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్య-243, ఉపాధ్యాయుల సంఖ్య-05 ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండు శేఖర్,ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్,ఆస్మా నిషాత్,పద్మావతమ్మ మరియు పాఠశాల సిబ్బంది యండి సోఫీ, శివమ్మ,మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ తదితరులు ఉన్నారు.



# మంత్రి గారి ఇలాకలో రోడ్లన్నీ అస్తవిస్తాం

## బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కె వి నరసింహ

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా




బహుజన సమజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమన్ని ఉదేశించి కెవి నరసింహ మాట్లాడుతూ మక్తల్ అసెంబ్లీ పరిధిలోని రోడ్లన్నీ అస్తావితం కావడం జరిగింది అని అన్నారు.కర్ని అలుగు బాగు చెయ్యాలి,గువ్వల పల్లి వాగు బాగు చెయ్యాలి,ఉట్కూర్ మెయిన్ రోడ్ ఎత్తు పెంచాలి, సత్యరం వాగు ఎత్తు పెంచాలి,చిట్యాల వాగు పై వంతెన కట్టాలి,మంతన్ గోడ్ రోడ్ లో గువ్వల పల్లి దగ్గర వాగు ఎత్తు పెంచి వాగు నిర్మాణం చేపట్టాలి,మెయిన్ రోడ్ రెడ్డే మ్ నుండి మండిపల్ వరకు బిటి రోడ్ వెయ్యాలి అలాగే అసెంబ్లీ పరిధిలో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు వెయ్యాలి,రాయికోడ్ పాతర్ చెడు మధ్యలో స్టేజ్ వేయించాలి,నారాయణ పేట రోడ్ మక్తల్ ఎస్ బి ఐ బ్యాంకు దగ్గర మరమ్మత్తులు చేపట్టాలి,సమాన్ పల్లి మంతన్ గోడ మధ్యలో రోడ్ మరమ్మత్తులు చేయించాలి అని అన్నారు ఈ సమస్య లు వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం రాక పోకలకు ఎంతో ఇబ్బంది కారగా ఉంటుంది అని అలాగే నేటి వరకు అసెంబ్లీ పరిధిలో ఉన్న సమస్యలు తీర్చాలని లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పరిధిలో ప్రజల సమక్షంలో ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని అయన హెచ్చరించారు ఈ కార్యక్రమలో పార్టీ ఇంచార్జి పాలెం వెంకటయ్య మీడియా మిత్రులు మైనార్టీ జిల్లా అధ్యక్షులుఅమిర్ మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ శివన్న వెంకటేష్ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 12 బజార్ హత్నూర్

నేరడిగొండ మండల కేంద్రంలోని మథురనగర్ కాలనీలో కైతీ లంబాడీలు తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు రోజంతా ఉపవాసం ఉండి సంప్రదాయ పాటలు పాడుతూ అడవికి వెళ్లి మట్టి తెచ్చి ఆమట్టితో ఒక ప్రతిమను తయారు చేసి దానిని పూజిస్తారు. అనంతరం సంప్రదాయ నృత్యం చేస్తారు. తమ బంధువులను పిలిచి తినిపిస్తారు. ఈ కార్యక్రమంలో కైతి లంబాడీల మహిళలు పెద్ద మొత్తం లో పాల్గొనారు



# నేడు చివరి రోజు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి.

## పిప్పిరి క్లస్టర్ ఎ ఈ ఓ చౌహాన్ కృష్ణా పాల్ సింగ్

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 12 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని పిప్పిరి క్లస్టర్ పరిధిలోని రైతులు జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారుపాసు పుస్తకం పొంది, ఇప్పటి వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారి నుంచి మాత్రమే ఆగస్టు 13 లోగా దరఖాస్తులు చేసుకోవాలని పిప్పిరి క్లస్టర్ వ్యవసాయా విస్తరణ అదికారి క్రిష్ణపాల్ తెలిపారు దరఖాస్తుకు రైతు భీమా ఫారమ్ రైతు పట్టాదార్ పాసు పుస్తకం లేదా తహసీల్దారు డిజిటల్ సంతకం అయిన ధ్రువపత్రం, రైతు ఆధార్కార్డు, నామినీ ఆధార్కార్డు నకలు(జిరాక్స్) పత్రాలు అవసరమని, (18 పైబడి 59 ఏళ్ల లోపు వారు) మాత్రమే బీమాకు అర్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పంద్రం రేణుకా, మారుతి, నారాయణ స్వామి, గంగారాం తదితరులు పాల్గొన్నారు...



# ఆత్మకూరులో మినీ స్టేడియం నిర్మాణం చేసే స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతర మైదానంలో నిర్మించనున్న మినీ స్టేడియాన్ని రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, తెలంగాణ స్పోర్ట్స్ ఎండీ సోనీ బాలాదేవి ఐ ఎఫ్. ఎస్. సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే ఇండోర్ స్టేడియం కు సంబంధించి కట్టబోయే స్థలమును పరిశీలన అదేవిధంగా శిథిల వ్యవస్థకు చేరిన ఆత్మకూర్ మినీ స్టేడియం కు సంబంధించి దానిలోని లోపాలను స్టేడియం బాగు నిమిత్తం 5 కోట్ల ప్రతి ప్రతిపాదనను తయారు చేయమని సంబంధిత అధికారులకు క్రీడా శాఖ మంత్రి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డి. రహమతుల్లా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్ ఆత్మకూరు టౌన్ ప్రెసిడెంట్ నలగొండ శీను, ఆత్మకూరూ కాంగ్రెస్ యూత్ నియోజకవర్గం మాజీ ప్రెసిడెంట్ తులసిరాజ్ యాదవ్ కాంగ్రెస్ కార్యకర్తలు, మిని స్టేడియం సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పుణ్యా రాజు 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చాకులింగం, అధ్యక్షుడు జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి తదితరులు శిబిరంలో పాల్గొన్నారు.



# రేషన్ కార్డులు, సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము నామాపూర్ గ్రామంలో మంగళవారము మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాల్రెడ్డి, ఎఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి లతో కలిసి, లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. బాధితులకు రెండున్నర లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు, సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గన్నే భానురెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఉచ్చిడి బాల్రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిరికొండ మండల కేంద్రం లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 12 బజార్ హత్నూర్**

ఆదిలాబాద్ జిల్లా డి ఈ ఓ ఆఫీస్ లో ఇన్విటేషన్ మేడం కి మరియు పరీక్ష కేంద్ర అధికారికి. మంగళ వారం నా డు సిరికొండ మండలం లో రాయిగూడ, రిమ్మ, కేజీవీబీ, సిరికొండ జడ్పీస్స్ స్కూల్ విద్యార్థులు పరీక్షల కోసం ఇచ్చోడా కు వెళ్ళుతున్నారు. సిరికొండ మరు మూల గ్రామాలు 15 నుండి 40 కిలోమీటర్లు వరకు ఆటోలు, జీపులు,మోటర్ సైకిల్ లు పై ప్రయాణం చేసి పరీక్షలు రాస్తున్నారు కావున మ సిరికొండ మండల కేంద్రం లో అందుబాటులో ఉన్న జడ్పీస్స్, ఎంపీపీస్ స్కూల్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి కావున మ విద్యార్థుల పై దయచేసి పరీక్ష కేంద్రం పెట్టాలని వినతి పత్రం ఇచ్చినాము.ఇచ్చిన వారిలో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ కె ఇమామ్, సిరికొండ మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ రఘురామ్,మాజి సర్పంచ్ లు పెందూర్ అనిల్ కుమార్, ఆత్రం గంగాధర్, మాజి అధ్యక్షులు కంచం లక్ష్మణ్, పెందూర్ బీంరావ్,శత్రుఘన్, సంతోష్ పటేల్, సుంగు పటేల్, రాజు పటేల్,శాపి, తదితరులు పాల్గొన్నారు



# నిజామాబాద్ జిల్లా బేస్ బాల్ పురుషుల ప్రబుల్స్ ఎంపిక

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి బేస్ బాల్ పురుషుల సెలక్షన్ ప్రబుల్స్ ఎంపిక జరిగిందని మంగళవారం జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరీ వినోద్ పేర్కొన్నారు. క్రీడాకారిణిలకు మూడు రోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహించి, తుది జట్టు ఎంపిక జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్కూల్ ప్రిన్సిపల్ సాయన్న క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 16 నుండి 18 వరకు అదిలాబాద్ జిల్లా ఐపి స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి, జిల్లాకు, స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ నరేష్, సీనియర్ క్రీడ కారులు పాల్గొన్నారు.



# మన సంస్కృతి సాంప్రదాయాలతో వినాయక చవితిని జరుపుకుందాం. సిఐ శివకుమార్.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

మన సాంస్కృతి సాంప్రదాయాలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని సిఐ శివకుమార్ అన్నారు. అమరచింత పోలీస్ స్టేషన్ లో వినాయక ఉత్సవాల పై ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి సి. ఐ.మాట్లాడుతూ అమరచింత మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ఎన్ని మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. వాటికీ సంబంధించిన వివరాలను స్టేషన్ లో వ్రాయించాలని అన్నారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ కు సంబంధించిన అనుమతులు తీసుకోవాలని అన్నారు. వినాయక మండపాల వద్ద ప్రతి రోజు బాధ్యత తీసుకోని ఒకరు ఉండాలని అన్నారు. డీజే లు వద్దు. వినాయక నిమజ్జనం సందర్భంగా డీజే లకు అనుమతి లేదని సి.ఐ. అన్నారు. మన ఆచారాలు సాంప్రదాయాల ప్రకారంగా వినాయక చవితిని జరుపుకుందామని అన్నారు. వినాయక చవితి నిమజ్జనం నిర్వాహకులు ఒకే రోజున అన్ని వినాయకులను నిమజ్జనం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సై హిమబిందు తో పాటు వివిధ గ్రామాల వినాయకుని మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : సీఎం రేవంత్ రెడ్డి

## వరద నియంత్రణ చర్యల పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం




**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

అతి భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం, రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24ఐ7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో, వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హెూం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు. హైడ్రా, జిహెచ్ఎంసి, మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజి కు తరలించాలని సీఎం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలలో భారీ వర్షాల వల్ల చెరువులు తెగి పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయక పోయినప్పటికీ బఫర్ స్టాక్ తో రైతులకు సర్దుబాటు చేశామని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను రైతులకు సరిపడా సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని, యూరియా అక్రమ రవాణా జరక్కుండా జిల్లాలలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మూసి నది ఉధృతంగా పాడుతూనే నేపథ్యంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో వరదల నియంత్రణ పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిలీఫ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో 24 జిల్లాల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని అన్నారు. సమావేశానంతరం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9398684240 ఏర్పాటు చేసి పోలీస్ రెవెన్యూ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలనీ పేర్కొన్నారు.

# రెండేళ్లయినా ఒక్క గుంత పూడ్చలే కోమటిరెడ్డి కాదు ..కోతల రెడ్డి

## మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్ 12(సమయజ్యోతి):**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మెదడుకు నాలుకకు కనెక్షన్ కట్ అయ్యి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ వేముల ప్రశాంత్రెడ్డి ఘాటు–వ్యాఖ్యలు చేశారు. గత రెండు సంవత్సరాలలో ఆర్ అండ్ బి మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా ఒక గుంత పూడిచింది లేదు, ఒక్క ఇటు–క పెర్చింది లేదని విమర్శించారు. ఉట్టి మాటలు పిచ్చి వాగుడు తప్పిస్తే వెంకట్రెడ్డికి విషయంపై అవగాహన లేదని, కోమటిరెడ్డి కోతల రెడ్డిగా మారాడని విమర్శించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విలేఖరులతో ఇష్టాగోష్ఠిలో చేసిన వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్ రెడ్డి ఘాటు–గా స్పందించారు. దుబాయ్ పోయి బోటు–లో షికార్లు చేయడం, ఎస్ఎల్బిసి పేరు మీద అమెరికా పోయి పార్టీలు చేసుకోవడం తప్ప వెంకటరెడ్డి ఈ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమి లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎల్బిసి కోమటిరెడ్డి తెలివి తక్కువ తనం వల్లే కూలిందని, ఇప్పటికీ చనిపోయిన వారి శవాలు కూడా బయటకు తీయలేని అసమర్థుడు అంటూ ఘాటు– విమర్శలు చేశారు. ఉప్పల్ – నారపల్లి ఫ్లై ఓవర్ పని కేంద్రం పరిధిలోని అనే జ్ఞానం కూడా వెంకట్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఇప్పటికీ ఉప్పల్ ÷–లపై ఓవర్ పని పూర్తి కాలేదని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు పనులు ఇంకా మొదలు కాలేదని అన్నారు. ఉత్తర భాగం రీజనల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ పనులకు సంవత్సరం క్రితం –టె–ండర్లు పిలిచారని, నెల రోజుల్లోనే పనులు మొదలవుతాయని ఆయనే స్వయంగా అన్నారని, అయినా ఇప్పటికీ పనులు మొదలు కాలేదని, దీనికి వెంకట్రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ విషయంలోనైతే ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. ఈ విషయాలు అసెంబ్లీ సాక్షిగా ఇదివరకే తాను చెప్పానని, వెంకట్రెడ్డి మరిచిపోతే రికార్డులు తెప్పించి చూసుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం చేత కాకపోతే,మంత్రి పదవి నుండి తప్పుకోవాలని అన్నారు. ఇంకోసారి కెసిఆర్ మీద ఇష్టమొచ్చినట్టు– మాట్లాడితే నల్గొండ ప్రజలే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పిచ్చాసుపత్రికి పంపిస్తారని పేర్కొన్నారు.

# కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలు

## వైభంగా నిర్వహించేలా ఏర్పాట్లు

**కాణిపాకం,ఆగస్ట్12(సమయజ్యోతి):**

కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అధికారులు అందరు కలసి వినాయక చవితి రోజున మూల విరాట్‌కు నిర్వహించే అభిషేకం, భక్తుకు స్వామి దర్శనం కల్పించడంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. 27నుంచి ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. సామాన్య భక్తులకు పెద్దపీట వేయ నున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నందున భక్తుల సంఖ్య పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. భక్తులెవరూ ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు పరిసర గ్రామస్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. కాణిపాకం విచ్చేసే భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపనుంది. భక్తులకు బస, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు విజవంతం చేయాలన్నారు.



# అంటువ్యాధులకు తోడు జ్వరాలు

## భయంతో ఆస్పత్రులకు పరుగు

**ఏలూరు,ఆగస్ట్12(సమయజ్యోతి):**

వర్షాల సీజన్ కావడంతో ప్రజలకు అంటువ్యాధులు తప్పడం లేదు. దీనికితోడు ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల జ్వరాలతో బాధపడుతున్నారు. వైరల్ ఫీవర్‌తో పాటు మలేరియా కూడా విజృంభిస్తోంది. నిగత కొద్దిరోజుల నుంచి అనేక గ్రామాల్లో దగ్గు, జలుబులు తీవ్రరూపం దాల్చడమే కాకుండా చాలా మంది జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు వైరల్ ఫీవర్‌లుగా పేర్కొంటున్నప్పటికీ లక్షణాలు మాత్రం మలేరియా, టైఫాయిడ్‌లను పోలినట్లుగానే ఉంటున్నాయి. జ్వరాలు జనాన్ని భయానికి గురిచేస్తున్నాయి. వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికి పారిశుధ్య సమస్య కారణంగా వైరల్ జ్వరాలు విభృంభిస్తున్నాయంటున్నారు. వాతావరణంలో వేడితీవ్రత తగ్గకపోవడం అలాగే వర్షాల కారణంగా నీరు నిలిచి ఉంటున్నందున ఈగలు, దోమలు వృద్ధి చెందిన వైరల్ జ్వరాలతో పాటు డయేరియా లాంటి రోగాలు విస్తరిస్తున్నాయంటున్నారు. అలాగే జ్వరాలకు తోడుగా దగ్గు, జలుబు కూడా సాధారణ ప్రజానీకాన్ని సతమతం చేస్తోంది. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వర బాధితులు క్యూ కడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ రక్త పరీక్షల నమూనా శిబిరాలను సైతం చేపట్టింది. వరద ప్రాంతంతో పాటు పలు గ్రామాల్లో దోమల మందులను పిచ్‌కారి చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి చర్యలను చేపడుతున్నప్పటికి పారిశుధ్య సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. మురికి కాలువలతో పాటు గుంతల్లో నిలిచిపోయిన నీటికారణంగా ఈగలు, దోమలు తీవ్రంగా ప్రబలుతున్నాయంటున్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో కూడా జ్వరాలు తీవ్రంగా విస్తరించడానికి కారణమవున్నాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

# ఓటేసేందుకు వెళుతున్న వారిపై దాడి

**కడప,ఆగస్ట్12(సమయజ్యోతి):**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఎన్నికల సందర్భంగా వైసీపీ మూకలు రెచ్చిపోయాయి. ఓటర్లను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు శతవిధాలా ప్రయత్నించారు. ఈ మేరకు దాడులకు సైతం తెగబడుతున్నారు. పులివెందులలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఓటు- వేసేందుకు కానేపల్లె నుంచి అచ్చవెల్లికి వెళ్తున్న టీడీపీ శ్రేణులపై దౌర్జన్యం చేశారు. ఓటు- వేయడానికి వెళ్తున్న వారి కారును ఆపి రౌజీయిజం చేశారు.

# పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న అవినాశ్

**కడప,ఆగస్ట్12(సమయజ్యోతి):**

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని ముందస్తు అరెస్టు చేసి కడపకు తీసుకెళ్లారు. ఈక్రమంలో వైకాపా కార్యకర్తలు ఎర్రగుంట్ల వద్ద వీరి వాహనాన్ని అడ్డుకున్నారు. అవినాష్‌రెడ్డి కూడలి వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసుల కళ్లుగప్పి ఎర్రగుంట్ల నుంచి అవినాష్‌రెడ్డి తన వాహనంలో వెళ్లిపోయారు. సింహాద్రిపురం వైపు వెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆయన్ను వెంబడించారు. పులివెందుల డీఎస్పీ ఆధ్వర్యంలో అవినాష్‌రెడ్డి కోసం గాలిస్తున్నారు.

# త్వరగా డయాఫ్రాం వాల్ పూర్తి: నిమ్మల

**అమరావతి,ఆగస్ట్12(సమయజ్యోతి):**

పోలవరం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం డయాఫ్రంవాల్ మొత్తం పొడవు 1,396 మీటర్లకు గాను 500 మీటర్ల నిర్మాణం పూర్తయిందని, ఇందులో 3 టెంచ్ కట్టర్లు, 3 గ్రాబర్లతో శరవేగంగా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. స్వయంగా సీఎం విడుదల చేసిన షెడ్యూల్‌కు అనుగుణంగా పనులు చేపడుతున్నామని, వరద సమయంలో కూడా పనులకు ఆటంకం కాకుండా నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అలాగే ఎగువ కాఫర్ డ్యామ్‌ను బలోపేతం చేసేలా బట్రస్ డ్యామ్ నిర్మాణ పనులు ఇప్పటికే 90 శాతానికి పైగా పూర్తయ్యాయని, మొత్తంగా 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టును అందుబాటు-లోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నిమ్మల వివరించారు.

# పులివెందులలో ప్రశాంతంగా ఉప ఎన్నిక

## -ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత -ఓటమి భయంతో వైకాపా నేతలు దిగజారుడు ఆరోపణలు

## -ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి

**విజయవాడ,ఆగస్ట్12(సమయజ్యోతి):**

పులివెందులలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతు న్నాయని పులివెందల, ఒంటి మిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి అన్నారు. లా అండ్ ఆర్డర్ కాపాడుతూ.. ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత కల్పిస్తు న్నారని వెల్లడించారు. మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రీజనల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు దాదాపుగా రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని మంత్రి ఆరోపించారు. 154 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మంత్రి డోల వీరాంజనేయ స్వామి విమర్శించారు. ఈరోజు పులివెందులలో కూడా వైసీపీ ఓటమి ఖాయమని.. వారు జీర్ణించుకోలేకపోతున్నారని ఆక్షేపించారు. ఓటమిని జీర్ణించుకోలేక రెక్కింగ్ చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే 35శాతం ఓటింగ్ జరిగిందని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేశారని అంటున్నారని.. మరి టీడీపీ ఎమ్మెల్సీని కూడా అరెస్ట్ చేశారు కదా అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని ఉద్ఘాటించారు. వైసీపీ లాగా తాము ధర్నాలు గొడవలు చేయడం లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతానికి పులివెందులలో ఉప ఎన్నిక ప్రశాంతంగా నడుస్తోందని... ఈ ఎన్నికలో కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. చట్టాన్ని గౌరవించాలని... ఏకపక్షంగా రాజకీయం చేయటాన్ని ఎవరూ ఉపేక్షించరని హెచ్చరించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి. వెల్ఫేర్ డిపార్ట్ మెంట్‌లో వినూత్నమార్పులు తెస్తున్నామని నొక్కిచెప్పారు. పిల్లలకు వసతి, చదువు పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన బియ్యం ఇచ్చే సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ మరువలేనిదని ఉద్ఘాటించారు. రూ. 143 కోట్లతో హాస్టళ్లను రిపేర్లు చేయిస్తున్నామని.. హాస్టళ్లకు రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. హాస్టళ్లలో ఉన్న పిల్లలు ఎవరూ తక్కువ కాదని అన్నారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడించారు. వార్డెన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ వర్క్ షాప్‌లో చర్చిస్తామని మంత్రి డోల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# రెండు జడ్పీటిసిల కోసం ఇంత దారుణమా

## -దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం-టిడిపి ఏజెంట్‌లా డిఐజి కోయ ప్రవీణ్

## -మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

**అమరావతి,ఆగస్ట్12(సమయజ్యోతి):**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఎప్పుడూ జరగనంత ఘోరంగా జరుగుతున్నాయని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 2017లో నంద్యాల కంటే దారుణంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.. మంగవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు క్యూ లైన్లో నిలబడి ఓట్లు వేస్తున్నారని.. దొంగ ఓట్లు- వేసిన వాళ్ళ పేర్లతో సహా మా నేతలు వివరాలు తెలిపారన్నారు.. పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలను బూతుల దగ్గరకు రాకుండా అడ్డుకున్నారు.. మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారం తిప్పారని మండిపడ్డారు.. ఇవాళ ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి మర్చిపోయి టీడీపీ ఏజెంట్ లా ఎన్నిక జరిపే కార్యక్రమం డీఐజీ కోయా ప్రవీణ్ చేపట్టారని ఆరోపించారు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తుంటే సమాజం చూస్తూ ఊరుకుంటుందా..? అని ప్రశ్నించారు. పోలీసులు దొంగ ఓట్లు వేసే వాళ్లను అడ్డుకోకుండా వీళ్ళే తీసుకువెళ్లి వేయిస్తున్నారు.. పులివెందుల వైసీపీ కార్యాలయంలో అవినాష్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్ళారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. మరో డీఎస్పీ నానా దుర్భాషాలు ఆడారని.. కార్యాలయం బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. మీరు ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటు-ంది.. నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని విమర్శించారు.. మీరు తీసుకువచ్చిన సంస్కృతి మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా..? అని నిలదీశారు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు.. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఎందుకు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తు న్నారన్న భావన కలగదా..? అన్నారు. పోలీసులే ఎన్నికలు చేసే దుష్ట సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాళ్ళు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాష్ రెడ్డిని అడ్డుకుంటు-న్నారు.. చంద్రబాబు దగ్గర శెభాష్ అనిపించుకునే ప్రయత్నం



చేస్తున్న డీఐజీ కోయా ప్రవీణ్.. దీనికి తప్పనీ సరిగా మూల్యం చెల్లించుకోకతప్పదు.. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించండి అని జనం ఎందుకు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు.. మహిళలు తమ ఓట్ల కోసం ధర్నాలు చేస్తున్నారు.. అక్కడేం జరుగుతుందో రాష్ట్రం మొత్తం చూస్తున్నారు.. జమ్మలమడుగు వైస్ చైర్మన్ వచ్చి దొంగ ఓట్లు- వేసి వెళ్ళారు.. వైసీపీ కార్యకర్తలు బయటకు రాకుండా చేసి పోలీసుల సమక్షంలోనే దొంగ ఓట్లు- వేసుకున్నారని మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు.

# పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

## ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

## స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష

**అమరావతి,ఆగస్ట్12(సమయజ్యోతి):**

రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ



ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలి గించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటి కప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

# శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

## సుఖ్‌దేవ్ పహిల్వాన్ కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(సమయజ్యోతి):**

నిర్ణీత శిక్ష పూర్తి చేసుకొని మరే ఇతర కేసులో దోషిగా లేదా నిందితులుగాలేని ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీం ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై ఆందోళన సుప్రీం కోర్టు వ్యక్తం చేసింది.. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 2002లో దిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ శిక్షాకాలం పూర్తయినందున అతడిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా పహిల్వాన్‌ను ఇంకా జైల్లోనే ఉంచడంపై ప్రశ్నించిన ధర్మాసనం.. ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తయిన దోషులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గడువుకు మించి ఇంకా ఎవరైనా దోషులు లేదా నిందితులు జైల్లోనే ఉన్నారా? అనే విషయాన్ని తెలుసుకోవాలని, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. దిల్లీలో 2002లో చోటుచేసుకున్న ఓ పరువుహత్య అప్పట్లో సంచలనం రేపింది. నితీశ్ కటారాను పెళ్లి మండపం నుంచే కిడ్నాప్ చేసిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ బృందం అతడిని హత్య చేశారు. ఈ కేసులో సుఖ్‌దేవ్‌కు జీవితఖైదు పడింది. 2015లో ఈ కేసును విచారించిన దిల్లీ హైకోర్టు.. శిక్ష తగ్గింపు లేకుండా 20 ఏళ్లపాటు– జైల్లోనే ఉండాలని ఆదేశించింది. ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ సుఖ్‌దేవ్ సుప్రీంను ఆశ్రయించాడు. విచారించిన సుప్రీం ధర్మాసనం సుఖ్‌దేవ్ పహిల్వాన్ అలియాస్ సుఖ్‌దేవ్ యాదవ్‌ను విడుదల చేయాలని జులై 29నే అదేశించింది. అయితే, అతడి ప్రవర్తనను విశ్లేషించిన శిక్షా సమీక్ష బోర్డు విడుదల చేసేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై సర్వోన్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. 20ఏళ్ల పూర్తయినందున పహిల్వాన్ విడుదల సాధ్యం కాదని, శిక్ష తగ్గించాలన్న అభ్యర్థనను ప్రభుత్వం అనుమతించినప్పుడే జైలు నుంచి బయటకు రాగలడని దిల్లీ ప్రభుత్వం చేసిన వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది.

# చందానగర్‌లో భారీ దోపిడీ

## -ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు-బంగారం, వెంటి, నగదు అపహరణ

## -రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం

**హైదరాబాద్,ఆగస్ట్12(సమయజ్యోతి):**

హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌడ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు– గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు– తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ– మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది బృందాలను ఏర్పాటు–చేసి గాలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు దొంగల ముఠా దుకాణంలో చొరబడిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను దుండగులు తెరవలేకపోయారని పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లు ధ్వంసం చేసి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వెండి ఎంత ఎత్తుకెళ్లారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయమైన డిప్యూటీ– మేనేజర్ పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

# కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

## వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెర్లైజేషన్ చేయాలి

## కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం

## సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(సమయజ్యోతి):**

దిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజు రోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు. కుక్కల నుంచి ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్థానికంగా షెల్టర్ల ఏర్పాటు, స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల అంశంలో 'సుప్రీం' ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీ నటుడు అడివి శేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో దిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా లేఖ రాసినట్లు– ఆయన వెల్లడించారు. తీర్పుపై ఇప్పటికే పలు జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ సైతం ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. దిల్లీలో 3 లక్షల వీధి కుక్కలున్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు–ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. దిల్లీ వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు–, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. కుక్కలను దూరంగా ఉన్న షెల్టర్లకు తరలించాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది.

# గత ఆర్థిక సంవత్సరంలో 2.17 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం

## ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(సమయజ్యోతి):**

గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2.17 లక్షల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నామని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు– వేదికగా తాజాగా వెల్లడించింది. 2023–24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి వీటి సంఖ్య కొద్దిగా తగ్గిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. మంత్రి ప్రకటన ప్రకారం, 1,17,722 నకిలీ రూ.500 నోట్లు–, 51,069 నకిలీ100 నోట్లు–, 32,660 ఫేక్ 200 నోట్లను కేంద్రం స్వాధీనం చేసుకుంది. ఇతర డినామినేషన్‌ల ఫేక్ కరెన్సీ నోట్లు– కూడా లభించాయి. ఈ మేరకు మంత్రి లోక్ సభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం, ఆర్‌బీఐతో కలిసి, నోట్ల భద్రతా ఫీచర్లను తరచుగా సమీక్షిస్తుంటుందని కేంద్ర మంత్రి పంకజ్ పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో నోట్లకు కొత్త భద్రతా ఫీచర్లు జోడిస్తామని తెలిపారు. ఆర్‌బీఐ యాక్ట్ సెక్షన్ 25 ప్రకారం ఈ చర్యలు తీసుకుంటామని వివరించారు. నకిలీ నోట్లకు అడ్డుకట్ట వేసేందుకు ఇది నిరంతరంగా జరిగే పక్రియ అని కూడా వెల్లడించారు. ఇక లోక్ సభ సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దేశంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల స్థిర ఆస్తులు గత మూడు సంవత్సరాలుగా పెరుగుతున్నాయని అన్నారు. ఫిక్స్‌డ్ అసెట్స్ పెరిగాయని తెలిపారు. ఇక బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు 2021–22 ఆర్థిక సంవత్సరంలో 401 ప్రాజెక్టులను ఆమోదించగా, 2023–24 నాటికి ఈ సంఖ్య 944కి పెరిగిందని మంత్రి అన్నారు. మొత్తం ప్రాజెక్ట్‌ల వ్యయం ...1.4 లక్షల కోట్ల నుండి ...3.9 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మూలధన వ్యయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక రంగ సంస్కరణలు, వ్యాపార నిర్వహణ సులభతరం చేయడంపై దృష్టి సారించామని పేర్కొన్నారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

## అభిశంవసన తీర్మానం స్వీకరించిన స్పీకర్

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(సమయజ్యోతి):**

ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు–చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ–ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.

# చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**కామారెడ్డి,ఆగస్ట్12(సమయజ్యోతి):**

స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు స్థిరంగా వెండి ధరలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(సమయజ్యోతి):**




దేశంలో పసిడి మంగళవారం ఉదయం నాటికి స్వల్పంగా తగ్గాయి. పెరిగినప్పుడు వేలల్లో పెంచుతున్న వారు తగ్గించేప్పుడు వందల్లో మమ అనిపిస్తున్నారు.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 760 తగ్గి రూ. 1,02,420కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,890 వద్ద నిలిచింది. వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉండి, ఢిల్లీలో కిలోగ్రాము వెండి రూ.1,16,900 స్థాయిలో ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో మార్పులు ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి (1 కిలో) రూ. 1,26,900గా నమోదైంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ. 1,26,900గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,26,900గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,16,900గా నమోదైంది. ఈ ధరలు ఢిల్లీతో పోలిస్తే కొన్ని నగరాల్లో స్వల్ప వ్యత్యాసాలను చూపిస్తున్నాయి. వెండి ధరలు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో ఢిల్లీ కంటే ఎక్కువగా ఉన్నాయి. బంగారం ధరలు ఇటీవల ఆల్–టైమ్ గరిష్ఠ స్థాయిలకు చేరినప్పటికీ, మంగళవారం స్వల్పంగా తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్ బలపడటం, పెట్టుబడిదారులలో కొంతమంది లాభాలను బుక్ చేసుకోవడం కారనంగా చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు స్పాట్ గోల్డ్ రేట్లపై ఆధారపడి ఉంటాయి.డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై అంచనాలు కూడా ఈ తగ్గుదలకు దోహదపడ్డాయి. భారతదేశంలో శ్రావణమాసం, పండుగ సీజన్ సమీపిస్తున్నప్పటికీ, కొంతమంది కొనుగోలుదారులు ధరలు మరింత తగ్గే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. దీని వల్ల డిమాండ్ తాత్కాలికంగా తగ్గింది. వెండి ధరలు స్థిరంగా ఉండటం దీని పారిశ్రామిక వినియోగం, స్థిరమైన డిమాండ్‌ను సూచిస్తుంది.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

**హైదరాబాద్,ఆగస్ట్12(సమయజ్యోతి):**

సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్.విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు– డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ ఒ÷ఎవ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రాస్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు– ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు.

# విద్యార్థుల మధ్య గ్యాంగ్ వార్

## కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్,ఆగస్ట్12(సమయజ్యోతి):

ఎల్బీనగర్‌లో విద్యార్థి గ్రూపుల మధ్య జరిగిన గ్యాంగ్ వార్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లుగా సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. శుక్రవారం ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న విద్యార్థులంతా అవినాష్ కాలేజీ వారుగా తెలుస్తోంది. ఒక గ్యాంగ్‌పై మరో గ్యాంగ్ దాడి చేసుకున్న దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్‌పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. విద్యార్థుల మధ్య వాగ్వాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై కాలేజీ నిర్వాహకులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ నిర్వాహకులు ఏం చేస్తున్నారని పోలీసులు ప్రశ్నించారు. అయితే ఘర్షణలో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. అయితే, కాలేజీ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు చెబుతారని తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే కాలేజీ నిర్వాహకులు ఇలాగేనా ప్రవర్తించేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆస్తిని రాయించుకుని తల్లిని గెంటేసిన తనయుడు

## ఎయిడ్స్ ఉందని ప్రచారంతో చేసిన దుర్మార్గుడు

## న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన తల్లి

జోగులాంబ గద్వాల,ఆగస్ట్12(సమయజ్యోతి):

సమాజంలో రోజురోజుకూ దుర్మార్గాలు పెరిగిపోతున్నారు. ఆస్తి కోసం కొందరు దుర్మార్గులు ఎంతకైనా తెగిస్తున్నారు. నవమాసాలు మోసిన కన్న తల్లినే కడతేర్చుతున్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పటికే ఎన్నో జరిగాయి. తాజాగా మరో నీచమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆస్తి మొత్తం రాయించుకున్నాక.. కన్న తల్లికి ఎయిడ్స్ ఉందని కొడుకే పుకార్లు పుట్టించి ఇంట్లో నుంచి గెంటేశాడు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ (80) పేరిట 8 ఎకరాల భూమి ఉంది. జీవిత కాలం దగ్గరుండి మరీ చూసుకుంటానని చిన్న కుమారుడు ఇస్మాయిల్ ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. కసాయి కుమారుడి మాటలు నమ్మిన హుస్సేన్‌బీ తన పేరుపై ఉన్న భూమిని కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను పేరిట రాయించింది. రామాపురం శివారు, జూలకల్ శివారులోని భూమిని శాంతినగర్ తహసీల్దార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. హుస్సేన్‌బీ పేరిట ఉన్న మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను ప్లేట్ మార్చారు. కొడుకు తల్లిని వేధించడం మొదలు పెట్టాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని ఎన్నో మాటలు అన్నాడు. చివరకు తల్లికి ఎయిడ్స్ ఉందని ప్రచారం చేసి ఇంటి నుంచి గెంటేశాడు. దాంతో గ్రామంలో ఆమెకు కనీసం ఎవరూ మంచినీరు కూడా ఇవ్వలేదు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె.మోహన్ రావు సాయంతో జిల్లా కలెక్టర్, ఎస్పీలను హుస్సేన్‌బీ ఆశ్రయించారు. తన రెండో కుమారుడు, కోడలు నమ్మించి మోసం చేశారని, తన బాగోగులు చూడటం లేదని, మానసికంగా కృంగదీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న తులం బంగారం, బ్యాంక్ ఖాతాలోని డబ్బు తీసుకున్నారని తెలిపారు. గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి.. మళ్లీ తన పేరున భూమి నమోదు చేయాలని కోరారు. తన ఇంటిలో ఎవరూ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హుస్సేన్‌బీ కోరారు. న్యాయం చేస్తామని కలెక్టర్, ఎస్పీలు ఆమెకు హామీ ఇచ్చారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ విద్యార్థిని శ్రీజావర్మ దుర్మరణం

హైదరాబాద్,ఆగస్ట్12(సమయజ్యోతి):

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి చెందింది. ఎంఎస్ కోసం అమెరికా వెళ్లిన శ్రీజావర్మ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శ్రీజావర్మ ఈ మధ్యే ఎంఎస్ పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి భోజనం చేసేందుకు కారులో రెస్టరంట్‌కు వెళ్లింది. భోజనం చేసి తిరిగి వస్తుండగా ఆమె వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజా వర్మ తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో శ్రీజా వర్మతో పాటు ఆమె స్నేహితురాలు కూడా ఉన్నట్లు– సమాచారం. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజా వర్మ, శ్రేయా వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ వర్మ దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె శ్రీజా వర్మ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. శ్రీనివాస్ వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది. ఈ వార్త తెలియడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

# భారీ వర్షాంతో వరంగల్ అతలాకుతలం

## అనేక కాలనీల్లో మోకాలు లోతు నీళ్లు

## వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

వరంగల్,ఆగస్ట్12(సమయజ్యోతి):

వరంగల్ జిల్లాలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. వరంగల్ నగరంలో వర్షం దంచి కొట్టింది. వరంగల్ నగరంలోని వివేకానంద కాలనీ, సాయి గణేష్ కాలనీ, శివనగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీల్లోకి వరద నీరు భారీగా చేరింది. భారీ వర్షానికి గోకుల్ నగర్, శాంతి నగర్, కాలనీలకు ముంపు ముప్పు పొంచి ఉంది. కరీమాబాద్, రంగశాయిపేట, కాశీబుగ్గ ప్రాంతాలు మోకాళ్ల లోతు వరద నీళ్లలో కూరుకుపోయాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రధాన రహదారులపై నీరు చేరడంతో వరంగల్ నగరంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. లోతట్టు– ప్రాంతాల్లో ఇళ్లు, షాపుల్లోకి వరద నీళ్లు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. గడిచిన 12 గంటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 92.9 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. లోతట్టు– ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

## భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన

## త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

కరీంనగర్,ఆగస్ట్ 12(సమయజ్యోతి):

కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు– ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు– తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్ర నాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు– కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు– జరుగుతున్నాయని, అయితే.. వాతావరణ శాఖ చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. భేరి ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.




# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

## - విచారణచేపట్టిన సుప్రీంకోర్టు-వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం

## -ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(సమయజ్యోతి):

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు– ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటు న్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు– పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు–, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు– ప్రకటించడం వంటి తప్పిదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

------

# తిక్కరేగిందంటే బ్రహ్మోస్‌తో అంతుచూస్తాం

## -పాక్ ప్రేలాపనలపై మండిపడ్డ మిథున్-బిలావల్ భుట్టో వ్యాఖ్యలపై ఆగ్రహం

కోల్‌కతా,ఆగస్ట్ 12(సమయజ్యోతి):

భారత్‌తో యుద్ధం రావొచ్చంటూ పిచ్చి ప్రేలాపనలు చేసిన పాక్ నేత బిలావల్ భుట్టోపై బీజేపీ నేత మిథున్ చక్రవర్తి మండిపడ్డారు. తిక్కరేగిందంటే మిసైళ్ల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. ఇలాంటి వ్యాఖ్యలకు మాకు తిక్క రేగిందంటే వరుస పెట్టి బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగిస్తామని అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత డ్యాములు కూల్చేస్తామంటూ పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై కూడా మిథున్ చక్రవర్తి తనదైన శైలిలో ఘాటు– వ్యాఖ్యలు చేశారు. '140 కోట్ల మంది మూత్ర విసర్జన కోసం డ్యామ్ కట్టే ఆలోచనలో ఉన్నాము. ఆ తరువాత డ్యామ్ గేట్లు– తెరిస్తే భారీ సునామీ వస్తుంది. ఇదంతా బిలావల్‌ను ఉద్దేశించి అన్నాను. పాక్ ప్రజలపై నాకు ఎలాంటి కోపం లేదు' అని మిథున్ చెప్పారు. అమెరికా మద్దతు లభించడమో మరొకటో తెలీదు కానీ గత కొద్ది రోజులుగా పాక్ నేతలు మళ్లీ పిచ్చి ప్రేలాపనలు మొదలెట్టారు. అమెరికా వేదికగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ అణు హెచ్చరికలు చేశారు. తమ దేశ ఉనికికి ముప్పు వచ్చిన పక్షంలో తమతో పాటు– సగం ప్రపంచం అంతమైపోతుందంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. ఈ క్రమంలో పీపీపీ పార్టీ నేత బిలావల్ భుట్టో కూడా రెచ్చిపోయారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధం మినహా మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితి భారత్ కల్పిస్తోందంటూ అన్యాయంగా బెదిరింపులకు దిగారు. పాక్‌తో ఘర్షణల్లో ఓటమి కారణంగానే భారత్ సింధు నదులపై డ్యామ్‌ల నిర్మాణానికి నడుం కట్టిందని అన్నారు.

## కెప్టెన్ అంటే శుభ్‌మన్ లా ఉండాలి గిల్‌పై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం గొప్ప విషయమని కొనియాడాడు. ఇది భారత క్రికెట్‌కు శుభపరిణామమని చెప్పిన లిటిల్ మాస్టర్.. యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని శుభ్‌మన్ గిల్ చాటి చెప్పాడని మెచ్చుకున్నాడు.అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేనప్పుడు భారత ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 3-1 తేడాతో ఓడిన తర్వాత బీసీసీఐ ఈ నిబంధనను తీసుకొచ్చింది. దాంతోనే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దాదాపు దశాబ్దం తర్వాత రంజీట్రోఫీ ఆడారు. శుభ్‌మన్ గిల్ కూడా దులీప్ ట్రోఫీలో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. అతను నార్త్ జోన్ జట్టును నడిపించనున్నాడు.తాజాగా ఈ విషయంపై స్పందించిన గవాస్కర్.. గిల్ నిర్ణయాన్ని ప్రశంసించాడు. 'దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా ఎలాంటి సిరీస్ లేదు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దాంతో టీమిండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీ ఆడనున్నారు. శుభ్‌మన్ గిల్ నార్త్ జోన్‌కు సారథ్యం వహించనున్నాడు. ఈ టోర్నీకి అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు శుభ్‌మన్ గిల్ ఆదర్శంగా నిలుస్తున్నాడు.



## ఆసియా కప్ కు సిద్ధమవుతున్న బుమ్రా !

ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్ట్ 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.




## చరిత్ర సృష్టించిన జూనియర్ ఏబీడీ!



సౌతాఫ్రికా యువ క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రెండో సౌతాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన రెండో టీ20లో 41 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా డెవాల్డ్ బ్రెవిస్ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో అతను న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్‌ను అధిగమించాడు. గప్టిల్ ఆస్ట్రేలియాపై 49 బంతుల్లోనే శతకం సాధించాడు. సౌతాఫ్రికా తరపున అత్యంత వేగంగా శతకాలు నమోదు చేసిన బ్యాటర్ల జాబితాలో డెవాల్డ్ బ్రెవిస్ రెండో స్థానంలో నిలిచాడు. అతనికి కన్నా ముందు డేవిడ్ మిల్లర్ ఉన్నాడు. 2017లో బంగ్లాదేశ్‌పై అతను 35 బంతుల్లోనే శతకం సాధించాడు. డేవిడ్ మిల్లర్, డెవాల్డ్ బ్రెవిస్ తర్వాత క్వింటన్ డికాక్(43 బంతుల్లో), రిచర్డ్ లెవెల్(45 బంతుల్లో), ఫాఫ్ డుప్లెసిస్(46 బంతుల్లో) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. టీ20 ఫార్మాట్‌లో సెంచరీ బాదిన సౌతాఫ్రికా యంగెస్ట్ బ్యాటర్‌గా నిలిచాడు. అతను 22 ఏళ్ల 105 రోజుల వయసులో ఈ రికార్డ్ సాధించాడు. బ్రెవిస్ కన్నా ముందు రిచర్డ్ లెవి 24 ఏళ్ల 36 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. 2012లో న్యూజిలాండ్‌పై అతను శతకం సాధించాడు. జూనియర్ ఏబీడీగా అభిమానుల ప్రేమను పొందిన డెవాల్డ్ బ్రెవిస్.. 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆసీస్ బౌలర్లను ఊచకోత కోసాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) మాత్రమే రాణించాడు. ఆస్ట్రేలియా బౌలరర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు.

## ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల

ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్ %ూా%లో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి. సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూా% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు %ాణ×% ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.



## అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్? ఇస్తుంతన్నంత వరకు రోహిత్, విరాట్ లకు ధోకా లేదు టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ ఫ్యూచర్? గురించి కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఇద్దరూ 2027 వరల్డ్?కప్?లో ఆడాలనుకుంటున్నప్పటికీ, దీనిపై బీసీసీఐ సుముఖంగా లేదని వార్తలు వస్తున్నాయి. 2025 అక్టోబర్?లో జరగనున్న ఆస్ట్రేలియా సిరీసే ఆఖరిదని ప్రచారం కూడా జరుగుతోంది. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజా కామెంట్స్ ఆసక్తి రేపుతున్నాయి. రోహిత్, విరాట్ వన్డే ఫ్యూచర్?పై విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా కాకపోయినా, పరోక్షంగా సమాధానమిచ్చాడు. 2027 వన్డే వరల్డ్‌కప్‌కు ఇంకా చాలా సమయం ఉందని, ఈ మెగా టోర్నీకంటే ముందు 2026 టీ20 ప్రపంచకప్ ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కూడా అదేనన్నాడు. అయితే ఫామ్‌లో ఉండి, వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకు ఎలాంటి ధోకా ఉండదని తెలుస్తోంది. "వన్డే వరల్డ్ కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి ప్రస్తుతం మా దృష్టి మొత్తం దానిపైనే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా రెండున్నరేళ్ల టైమ్ ఉంది. అయితే అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్? ఇస్తుంతన్నంత వరకు వయసు అనేది ఓ సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ చెబుతుంటా" అని గంభీర్ అన్నాడు. కాగా, ఈ ఏడాది ముగిసేలోపు టీమ్‌ఇండియా ఆరు వన్డే మ్యాచ్?లు ఆడనుంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో సౌతాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. ఇలా టీమ్‌ఇండియాకు 2025లో మొత్తం ఆరు వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ సిరీస్?ల్లో రోహిత్, విరాట్ దాదాపు బరిలోకి దిగడం ఖాయమే. అయితే ఈ సిరీస్?ల్లో ప్రదర్శన ఆధారంగానే రోహిత్, విరాట్ ఫ్యూచర్ ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.



# వార్-2 లో బాబీ డియోల్ రోల్?

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్2' కియారా అడ్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ సినిమాలో కనిపించనున్నట్లు- సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా -ల్గ÷కె-మాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో మెరుస్తారని సమాచారం. ఇటీ-వల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని వాటిని ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ ఈ పాత్రే కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. యానిమల్'తో మంచి విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ దేవోల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విజయంలో స్క్రిప్ట్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సూర్య హీరోగా వచ్చిన 'కంగువా'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించారు. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోకపోవడంపై ఆయన స్పందించారు. స్క్రిప్ట్ సరిగా లేకపోతే ఏ సినిమా కూడా ఆడదని అన్నారు. సూర్య చాలా గొప్ప నటు-డు. 'కంగువా' మంచి విజయం సాధిస్తుందని అందరం అనుకున్నాం. కానీ మేం ఆశించింది జరగలేదు. నేను నటు-డిగా ఎదగడానికి సినిమాలు చేస్తున్నాను. అందుకే భిన్నమైన పాత్రలు ఎంచుకుంటాను. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణతో నటించిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నిజంగానే మాస్ హీరో' అని తెలిపారు.



# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్



కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.




# సతీ లీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



# రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చుట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.



# 14న విడుదలవుతున్న కూలీ, వార్-2

## తెలుగు రాష్ట్రాల్లో యధావిధిగా టిక్కెట్ రేట్లు

కూలీ, వార్ 2 సినిమాలకు తెలంగాణలో టికెట్లు రేట్లు పెంచబోతున్నట్లు సోమవారం సాయంత్రం నుంచి ఎా ం్ ు ల ు వైరలయ్యాయి. అయితే ఈ నిర్ణయంపై అటు- అభిమానులతో పాటు- మువీ లవర్స్ కూడా తీవ్రంగా తప్పుబట్టారు. డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచి ఈ దోచుకోవడం ఏంటి అని సోషల్ మీడియాలో నిర్మాతలతో పాటు- తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దీంతో టికెట్ ధరలపై నిర్మాతలు వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. సాధారణ టికెట్ ధరలకే ఈ సినిమా టికెట్‌లను అందుబాటులో ఉంచబోతున్నట్లు- సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించి అప్‌డేట్ రానుంది. మరోవైపు ఈ రెండు సినిమాల బుకింగ్స్ ఓపెన్ కాబోతున్నాయి.



# నిరంతరాయంగా కాంతారా-2 చిత్రీకరణ

## కొన్ని ప్రమాదాలు యాధృచ్ఛికమన్న నిర్మాత

కన్నడ మూవీగా విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న చిత్రం 'కాంతారా' ఇప్పుడు ప్రీక్వెల్‌గా రిషబ్‌శెట్టి 'కాంతారా: చాప్టర్1' రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. 'కాంతార2' మొదలైనప్పటి నుంచి వరుస ప్రమాదాలు, షూటింగ్‌కు అడ్డంకులు తలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇదేమైనా శాపమా? అంటూ కన్నడ ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. దీనిపై చిత్ర నిర్మాత చలువే గౌడ స్పందించారు. సినిమాకు ఏర్పడిన అవరోధాలపై స్పందించారు. సినిమా షూటింగ్ సందర్భంగా దురదృష్టవశాత్తూ చోటు- చేసుకున్న సంఘటనలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. సెట్‌లో ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగింది. మిగిలినవన్నీ సినిమాకు సంబంధం లేనివని అన్నారు. 2024 నవంబరులో కర్ణాటకలోని కొల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో చిత్ర బృందం గాయాలతో బయటపడింది. అలాగే 2025 జనవరిలో సెట్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు- చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఆ తర్వాత ఇటీవల రిషబ్ శెట్టి సహా కొంతమంది టీమ్ సభ్యులు త్రుటిలో పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కెమెరాలు, ఇతర పరికరాలు నీటిపాల య్యాయి. ము ఎక్కువగా దట్టమైన అటవీ ప్రాంతంలో చిత్రీకరణలు జరిపాం. ఉదయం 4 గంటలకు నిద్రలేచి, 4.30 కల్లా రెడీ అయి, షూటింగ్ స్పాట్‌కు వెళ్లిపోయే వాళ్లం. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 6 గంటలకు చిత్రీకరణ మొదలైపోయేది. 80 శాతం సినిమాను నిజమైన ప్రదేశాల్లోనే తెరకెక్కించాం. ఆ షూటింగ్ లొకేషన్స్ అన్నీ నగరానికి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికి తోడు వాతావరణం ఇబ్బంది పెడుతూనే ఉండేది. సమయం వృథా కాకూడదని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ను వర్షంలోనే తీశాం. వివిధ కారణాల వల్ల షూటింగ్ ఆలస్యమవుతుంటే ఎవరికైనా కోపం వస్తుంది. అయితే, దీనికి ఎవరో ఒకరిని బాధ్యులను చేయలేం. కానీ, వచ్చి ఫుటేజ్ చూసిన తర్వాత మేము సమయాన్ని వృథా చేయలేదని పించిందని అన్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది.




# కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి

సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, ఢిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు. .

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685